ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 12.07.2026 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మూడు దేశాల పర్యటన ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్ కు తిరుగుపయనమయ్యారు.
2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అహ్మదాబాద్‌లో 405 కోట్ల రూపాయల విలువైన పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు.
3. అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్‌లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది.
4. ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా ఫ్లోరిడాలో జరిగిన మ్యాచ్‌లో నార్వేను 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది.
5. టెన్నిస్ లో నోస్కోవా తన తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను కైవసం చేసుకుంది.

---------------------------

**REV. PM- NEW ZEALAND VISIT CONCLUDES**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల న్యూజిలాండ్ పర్యటనను ముగించుకుని భారత్ కు తిరుగుపయనమయ్యారు. ఈ పర్యటన సందర్భంగా మోదీ న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో చర్చలు జరిపారు. రక్షణ, పర్యాటకం, క్రీడలు, విపత్తు నిర్వహణ, పశుసంవర్ధక రంగాలతో సహా వివిధ రంగాలలో ఐదు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఆక్లాండ్‌లోని స్పార్క్ అరేనాలో జరిగిన కార్యక్రమంలో పది వేల మందికి పైగా ప్రవాస భారతీయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోదీ.... భారత్, న్యూజిలాండ్ల

భవిష్యత్తు ఒకదానితో ఒకటి ముడిపడి ఉందని, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా భారతదేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు.

**S/B- PM MODI ON RELATION**

ఈ సందర్భంగా న్యూజిలాండ్ ప్రధాని లక్సన్ మాట్లాడుతూ.. భారతదేశాన్ని నమ్మకమైన మిత్రుడిగా అభివర్ణించారు. న్యూజిలాండ్ పురోగతికి భారతీయ సమాజం అందిస్తున్న సహకారాన్ని, మోదీ నాయకత్వాన్ని కొనియాడారు.

**NSD**

------------------------

**AMIT SHAH - PLANTATION DRIVE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అహ్మదాబాద్‌లో 405 కోట్ల రూపాయల విలువైన అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఈ కార్యక్రమం సందర్భంగా, మంత్రి గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గం కోసం ప్రతిష్టాత్మకమైన భారీ అటవీకరణ ప్రచారాన్ని కూడా ప్రారంభిస్తారు.వాతావరణ మార్పులను ఎదుర్కొనే ప్రచారంలో భాగంగా, ఈ ఏడాది నియోజకవర్గవ్యాప్తంగా కోటి 25 లక్షలకు పైగా మొక్కలను నాటుతున్నారు. ఈ డ్రైవ్ కింద, అటవీ శాఖ 'వన్ కవచ్' నమూనాను ఉపయోగించి అహ్మదాబాద్, గాంధీనగర్ జిల్లాల్లో దాదాపు 60 లక్షల స్థానిక జాతుల మొక్కలను నాటనుంది.

**NSD**

------------------------

**NT. VAISHNAW - AI, SEMICONDUCTOR**

హైదరాబాద్‌ను ఒక ప్రధాన హై-స్పీడ్ రైల్ హబ్‌గా  రూపొందించనున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. హైదరాబాద్ ను పూణే, చెన్నై, బెంగళూరు నగరాలతో అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ కారిడార్లను ప్రతిపాదించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిన్న జరిగిన పరిశ్రమల సదస్సులో ఆయన మాట్లాడుతూ... ఈ హై-స్పీడ్ రైల్ నెట్‌వర్క్ వల్ల - ప్రయాణ కాలం గణనీయంగా తగ్గడమే కాకుండా, దక్షిణ భారతదేశంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాల

మధ్య అనుసంధానం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. భారత్ లో వేగంగా వృద్ధి చెందుతున్న ఎలక్ట్రానిక్స్, సెమికండక్టర్ రంగాల గురించి మంత్రి ప్రస్తావిస్తూ.... దేశం ప్రస్తుతం 'ఏఐ-యాజ్-ఎ-సర్వీస్' మోడల్‌ను అవలంబిస్తోందని, ఎలక్ట్రానిక్స్ తయారీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. చిప్ డిజైనింగ్ రంగానికి అవసరమైన దేశీయ వ్యవస్థను బలోపేతం చేసేందుకు, దేశవ్యాప్తంగా 315 విశ్వవిద్యాలయాలలో సెమికండక్టర్ డిజైన్ టూల్స్ ను ప్రవేశపెట్టినట్లు ఆయన వెల్లడించారు.

**S/B – ASHWINI VAISHNAV**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ... బుల్లెట్ రైలు ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం 5 లక్షల కోట్ల రూపాయలను కేటాయించిందని తెలిపారు. అలాగే తెలంగాణలోని సికింద్రాబాద్, నాంపల్లితో సహా 42 రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఆవిష్కరించే లక్ష్యంలో భాగంగా... ఐటీ పరిశ్రమలను వరంగల్, కరీంనగర్ వంటి టైర్-2 నగరాలకు విస్తరించాలని కేంద్రమంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**S/B – KISHAN REDDY**

**NSD**

-----------------------

**EVE- IMD**

అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్‌లలో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంటూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. రాబోయే రెండు, మూడు రోజులలో అండమాన్ నికోబార్ దీవులు, మధ్యప్రదేశ్‌లలో ప్రాంతాలలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే ఈరోజు కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ ఆకాశవాణితో మాట్లాడుతూ.. రాబోయే రెండు రోజుల్లో ఈశాన్య రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో 12 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. ఎటువంటి గణనీయమైన అల్పపీడన వ్యవస్థ లేకపోవడం వల్ల రాబోయే ఆరు, ఏడు

రోజులలో వాయువ్య, మధ్య, ద్వీపకల్ప భారతదేశంలోని చాలా ప్రాంతాలలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగానే ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎల్ నినో పరిస్థితుల కారణంగా దేశంలో మొత్తం ముందస్తు రుతుపవనాల వర్షపాతం సాధారణం కంటే తక్కువ స్థాయికి పడిపోయిందని ఆయన చెప్పారు.

**BYTE- DR NARESH**

**NSD**

**------------------------**

**FIFA WORLD CUP**

ఫిఫా ప్రపంచ కప్‌లో భాగంగా ఫ్లోరిడాలోని మయామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నార్వేను 2-1 తేడాతో ఓడించి ఇంగ్లాండ్ సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. 60 ఏళ్ల క్రితం జూల్స్ రిమెట్ ట్రోఫీని కైవసం చేసుకున్న తర్వాత, ఇంగ్లాండ్ ప్రపంచ కప్‌లో సెమీఫైనల్‌కు చేరుకోవడం ఇది మూడోసారి. కాగా ఇప్పటికే స్పెయిన్, ఫ్రాన్స్ జట్లు సెమీఫైనల్స్ కు చేరుకున్నాయి.

**NSD**

**------------------------**

**TENNIS-WIMBLEDON**

టెన్నిస్‌లో, నోస్కోవా తన తొలి గ్రాండ్ స్లామ్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. నిన్న రాత్రి లండన్‌లోని సెంటర్ కోర్ట్ లో జరిగిన వింబుల్డన్ మహిళల సింగిల్స్ ఫైనల్‌లో ఆమె చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి కరోలినా ముచోవాను 6-2, 5-7, 6-3 తేడాతో ఓడించి ఈ ఘనత సాధించింది.

**NSD**

**------------------------**

**NT. WOMEN'S CRICKET TEST**

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న ఏకైక మహిళల టెస్ట్ మ్యాచ్‌లో, రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ రెండో ఇన్నింగ్స్ లో వికెట్ నష్టానికి 154 పరుగులు చేసింది. అంతకుముందు, ఇంగ్లాండ్ జట్టు రెండో రోజు తొలి ఇన్నింగ్స్‌లో 170 పరుగులకే ఆలౌట్ అయింది.

**NSD**

------------------------

**PARAS : PAWAN EP-II 11.07.2026**

**REV. PM- NEW ZEALAND VISIT CONCLUDES**

Prime Minister Narendra Modi has concluded his historic two-day visit to New Zealand and departed for India. The visit, the first by an Indian Prime Minister to New Zealand in over four decades, gave a major boost to bilateral ties.

During the visit, Prime Minister Modi held talks with his New Zealand counterpart Christopher Luxon. The two leaders witnessed the exchange of five Memoranda of Understanding in areas including defence, tourism, sports, disaster management, and dairy and animal husbandry.

A major highlight of the visit was the community event at Auckland's Spark Arena, attended by over ten thousand members of the Indian diaspora. **Addressing the gathering, Mr. Modi stated that the future of India and New Zealand is intertwined and the bilateral trade agreement will accelerate India's journey towards a developed nation.**

**On this occasion,** Prime Minister Luxon described India as a trusted friend, praised the contribution of the Indian community to New Zealand's progress, and appreciated Prime Minister Modi's leadership.

Prime Minister Modi thanked Prime Minister Luxon for his warm hospitality and said the visit had opened a new chapter in India-New Zealand relations. Referring to the 40-year gap since the last visit by an Indian Prime Minister, he said, the next visit would not take so long.

**(S/B ON GMAIL)**

**<><><>**

**CB/MANJU MEENA/AUCKLAND/1939 HRS**

**SHUKLA::ANJALI MP-I**
**12.07.2026**

**AMIT SHAH - PLANTATION DRIVE**

Union Home Minister Amit Shah will inaugurate and lay the foundation stone of various people centric projects of Ahmedabad Municipal Corporation worth 405 crore in Ahmedabad today. During the programme, the Minister will also kickstart an ambitious mass afforestation campaign for his Gandhinagar Lok Sabha constituency. A report from our correspondent:

**[V/C - APARNA]**

***Union Home Minister of Home Affairs Amit Shah has undertaken an ambitious initiative to transform his Gandhinagar Lok Sabha constituency into one of the greenest constituencies in the country through a massive plantation drive. As part of the campaign to combat climate change, over 1.25 crore saplings are being planted across the constituency this year. Under this drive, the Forest Department will plant nearly 60 lakh native saplings across Ahmedabad and Gandhinagar districts using the 'Van Kavach' model-Gujarat's indigenous version of the Miyawaki technique designed for rapid ecological restoration. Tomorrow, Mr. Shah will inaugurate the 11th Interpol Digital Forensic Expert Group meeting and the first International Investigators Crime Competition at NFSU, Gandhinagar. He will also visit Dahegam to open a newly constructed APMC vegetable market and attend Amrit Mahotsav celebrations. Aparna Khunt/ Akashvani News/ Ahmedabad***

**APARNA/AHMEDABAD/MAIL/0545**

**SJA : PAWAN NP-I 11.07.2026**

**NT. VAISHNAW - AI, SEMICONDUCTOR**

Hyderabad to Play a Key Role in India's AI, Semiconductor and Electronics Growth under Prime Minister Narendra Modi's Vision, says Union Minister Ashwini Vaishnaw.

At an Industry Leader Town Hall in Hyderabad organized by HYSEA, Union Minister Ashwini Vaishnaw urged the Indian IT sector to transition from a software services model to an "AI as a Service" model. He emphasized that India's next phase of growth will be powered by artificial intelligence, semiconductors, electronics manufacturing, and advanced infrastructure, all aligned with the vision of Viksit Bharat 2047. The minister highlighted that the strategic shift to AI should be propelled by industry-academia collaboration, noting that a comprehensive AI curriculum has already been developed with NASSCOM to train the future workforce.

Addressing advancements in the semiconductor sector, Vaishnaw stated that India's long-standing dream of building a semiconductor ecosystem is now a reality. He revealed that twelve manufacturing plants are currently under development, with three already exporting chips to

Europe and Japan. To capitalize on the global shortage of skilled engineering talent, the government has provided advanced semiconductor design tools to 315 universities. Furthermore, electronics manufacturing is booming, with mobile phones leading exports. The sector is expected to grow to twenty lakh crore rupees, with the central government heavily supporting companies and infrastructure clusters in Telangana.

Regarding connectivity, the minister shared that Hyderabad is slated to become a critical high-speed rail hub with three planned bullet train corridors. He highlighted a massive surge in railway investments for Telangana, noting that the state now receives over 5,400 crore rupees annually compared to the 880 crore rupees allocated during the previous UPA regime. Additionally, forty railway stations in the state are being modernized under the Amrit Bharat Station Scheme. Vaishnaw praised Hyderabad as a central pillar for technology-led innovation, emphasizing its vital contributions to digital public infrastructure, local Kavach safety technology, and global VFX sectors.

Union Minister G. Kishan Reddy, who also attended the town hall, stressed the importance of balanced regional growth. He stated that development must expand beyond Hyderabad into tier-II cities like Warangal and Karimnagar to distribute investment and employment opportunities evenly. He also noted that the complete electrification of lines and the redevelopment of key stations like Secunderabad would transform regional connectivity. Following the interactive session, both ministers visited the Medha Bogies Factory at Kondakal and Medha Servo Drives, where they inspected manufacturing operations and assessed safety preparedness ahead of the facility's commissioning phase.

**<><><>**

**SRINIVAS M/HYDERABAD/MAIL/2141 HRS**

**PARAS EP-I 11-07-2026**

**EVE- IMD**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall across Northern and Eastern parts of the country for the next four to five days. These places include Jammu and Kashmir and Ladakh, Himachal Pradesh, Uttarakhand, Punjab, Chandigarh, Haryana, Delhi, East Uttar Pradesh, Chhattisgarh, Jharkhand, Gangetic West Bengal, Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram and Tripura and Odisha. Meanwhile,

IMD has issued an orange colour warning for heavy to very heavy rainfall over Assam, Meghalaya, Sub Himalayan West Bengal, Sikkim and Bihar for tomorrow. The weather agency has forecast thunderstorms accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands, East and West Madhya Pradesh along with places receiving rainfall during the next two to three days. The Met Department said that Coastal Andhra Pradesh may experience heat wave conditions tomorrow.

Talking to Akashvani News, IMD scientist Dr Naresh said that very heavy rainfall exceeding 12 centimeters is likely in parts of the Northeast over the next two days. He also forecast light rain for Delhi this evening. Dr Naresh further noted that rainfall activity is expected to remain below normal across most parts of northwest, central and peninsular India during the next six to seven days due to the absence of any significant low-pressure system. He added that due to El Nino conditions, the country's overall monsoon rainfall has slipped to below normal.

**BYTE- DR NARESH (IN MAIL)**

**ARZOO/SUPARNA/2010 HRS**

**SHUKLA MP-12.07.2026**

**FIFA WORLD CUP**

In the FIFA World Cup, England have advanced to the semifinals, beating Norway 2-1 at Miami Stadium, Florida this morning. Jude Bellingham's brilliant two-goal display inspired England to come from behind to beat Norway after extra time.

England now go into their third World Cup semi-final since they lifted the Jules Rimet trophy 60 years ago, hoping they can change their fortunes after losses to West Germany in 1990 and Croatia in 2018.

Spain and France have already booked their places in the last four. Spain secured a thrilling 2-1 victory over Belgium to advance, while France progressed with a comfortable 2-nil win over Morocco.

**BIMAL/CB/NET/0542**

**SJA NP-II 11.07.2026**

**NT. WOMEN'S CRICKET TEST**

In the historic one-off Women's Test at Lord's Cricket Ground in London, India were 154 for 1 in their second innings on Day 2 at stumps. Earlier, England were bowled out for 170 runs in their first innings today.

Amy Jones was the top scorer with 53 runs. For India, Kranti Gaud took five wicket haul while Sayali Satghare and Sneh Rana scalped two wicket each. India Women is leading by 269 runs.

Yesterday, India were all-out for 285 runs in their first innings. The match marks a historic milestone as it is the first-ever Women's Test to be played at the iconic Lord's Cricket Ground. <><><>

**SJA/CB/NET/2345 HRS**

**Wimbledon Women's**

In Tennis, the 21-year-old Linda Noskova won her maiden Grand Slam title after defeating fellow Czech Karolina Muchova 6-2, 5-7, 6-3 in the Wimbledon Women's Singles Final at Centre Court, London last night.